# బాపూచూపిన శాంతిమార్గం మార్గనిర్దేశం



కలెక్టరేట్‌లో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

- **కలెక్టర్ ఉదయ్‌కుమార్**
- **ఘనంగా గాంధీ జయంతి**

నాగర్‌కర్నూల్, నాగకర్‌కర్నూల్ టౌన్, కందనూలు, సెప్టెంబర్ 2 : బాపూ చూపిన శాంతి, అహింసా మార్గం ప్రపంచానికే మార్గదర్శకంగా నిలిచిందని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో మహాత్ముడి చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అహింసా సిద్ధాంతంతో ఏదైనా సాధించవచ్చని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు గాంధీ అన్నారు. ప్రపంచంలో ఏ దేశమైనా గాంధీ చూపిన మార్గమే శిరోధార్యం అని తెలుసుకొని పాటిస్తున్నాయని చెప్పారు. మహనీయుడి అడుగుజాడల్లో యువత పయనించాలని ఆయన కోరారు. డీఆర్‌డీవో నర్సింగ్‌రావు, డీపీఆర్‌వో సీతారామ్, సీ-సెక్షన్ సూపరింటెండెంట్ జాకిర్, కలెక్టరేట్, ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో గాంధీజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతులను సంఘం భవనంలో నిర్వహించారు. చందుబట్లలో పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రమేశ్‌రావు గాంధీజీ జయంతిని నిర్వహించారు. గుడిపల్లిలో ప్రధాన రహదారి వద్ద గాంధీజీ విగ్రహానికి సర్పంచ్ సల్లెమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు.



జెడ్పీ కార్యాలయంలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



నాగర్‌కర్నూల్‌లో గాంధీజీ విగ్రహం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్



నాగర్‌కర్నూల్‌లో బీసీ సంఘం ఆధ్వర్యంలో..



నాగర్‌కర్నూల్‌లో రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో..

**బిజినేపల్లిలో..**

బిజినేపల్లి, అక్టోబర్ 2 : మండలంలోని బిజినేపల్లి, పాలెం, మంగనూరు తదితర గ్రామాల్లో సోమవారం గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి, విగ్రహానికి నివాళులర్పించారు. యువత గాంధీజీ అడుగుజాడల్లో నడిచి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, పులేందర్‌రెడ్డి, రంగమ్మ, నాగిరెడ్డి, వెంకటేశ్, శివ పాల్గొన్నారు.

**తిమ్మాజీపేటలో..**

తిమ్మాజిపేట, అక్టోబర్ 2 : మండల కేంద్రంలో గాంధీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ప్రజాప్రతినిధులు పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామస్వరాజ్యం కావాలని కలలు గన్నారని, అది తెలంగాణలో సాధ్యమైందన్నారు. ప్రతిఒక్కరూ అహింసా, శాంతిని అలవర్చుకోవాలని ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. ఎంపీడీవో, తాసీల్దార్ కార్యాలయాల్లో గాంధీ జయంతిని నిర్వహించారు. మరికల్, గుమ్మకొండ జీపీలలో జయంతిని నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో, కార్యాలయాల్లో గాంధీ జయంతిని నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కరుణశ్రీ, సర్పంచులు వేణుగోపాల్ గౌడ్, హనుమంతుయాదవ్, సత్యంయాదవ్, జోగుప్రదీప్, స్వామి, వేణు, బద్రీ, సాయిశంకర్ పాల్గొన్నారు.

**తాడూరులో..**

తాడూరు, అక్టోబర్ 2 : మండలంలోని యాదిరెడ్డిపల్లి సచివాలయంలో సోమవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సర్పంచ్ ప్రవీణ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగామేడిపూర్, ఆకునెల్లికుదురు, అంతారం, ఎట్టిధర్‌పల్లి, ఐతోల్, సిర్సవాడ, భలాన్‌పల్లిలో సచివాలయాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గాంధీచిత్రపటానికి నివాళులర్పించారు.

**తెలకపల్లిలో..**

తెలకపల్లి, అక్టోబర్ 2 : మండలంలో సోమవారం గాంధీజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గాంధీజీ చూపిన మార్గంలో నడవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు లక్ష్మమ్మ, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



కందనూలు : చందుబట్లలో...



బిజినేపల్లిలో గాంధీ జయంతి నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు



తిమ్మాజిపేట ఎంపీడీవో కార్యాలయంలో...



తాడూరు : యాదిరెడ్డిపల్లిలో గ్రామపంచాయతీలో..



తెలకపల్లిలో గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మహిళలు..

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న సర్పంచ్

బిజినేపల్లి, అక్టోబర్ 2: మండలంలోని గంగారం గ్రామంలో సోమవారం మృతురాలి కుటుంబానికి సర్పంచ్ శేఖర్‌రెడ్డి ఆర్థికసాయం అందజేశారు. గ్రామంలో నర్సమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ప్రభుత్వ పరంగా ఆదుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పర్వతాలు, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

## అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలన



మరికల్ సమీపంలో మొక్కలను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో

తిమ్మాజిపేట, అక్టోబర్ 2 : మండలంలోని మరికల్ గ్రామంలో అవెన్యూ ప్లాంటేషన్‌ను డీఆర్‌డీవో నర్సింగరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు ఇరువైపులా నాటిన ప్రతిమొక్కనూ సంరక్షించాలని, క్రమం తప్పకుండా నీటిని పోయ్యాలన్నారు. దీంతో పాటు మొక్కలకు పాదులను ఏర్పాటు చేయాలని, చుట్టుపక్కల ఉన్న పిచ్చిమొక్కలు, గడ్డిని ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా నాటిన మొక్కల వివరాలను తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో కరుణశ్రీ, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు రెండురోజులే

నాగర్‌కర్నూల్ టౌన్, అక్టోబర్ 2 : అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో చేరేందుకు చివరి అవకాశంగా యూనివర్సిటీ అక్టోబర్ 4వ తేదీవరకు అవకాశం ఇచ్చిందని సమన్వయకర్త శ్రీనివాస్ సోమవారం ప్రకటనలో తెలిపారు. కావున ఇంటర్, ఐటీఐ, ఏదైనా రెండేండ్ల డిప్లమా కోర్సు పూర్తి చేసిన వారు డిగ్రీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 7382929779కు సంప్రదించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

I, **MOHAMMED SADIQ ALI,** S/o **MOHAMMED MOULNA,** M/o **FATHIMA BEGUM** , DOB 24-06-1984 , R/o H.No. 6-4-25, Hanuman Pura, Mahabubnagar, My father old name is **GULAM MOHA MMED** & mother Old Name is **SAYEEDA KHATOON** DOB is 06-08-1975. I, have changed father & mother name as **MOHAMMED MOULANA** M/o, **FATHIMA BEGUM** correct Date of Birth is **24/06/1984.**

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-310380-AII

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794